## నవంబర్, 5, 2017 ఆదివారం

ప్రపంచ సండే స్కూల్ దినం

విశ్వాసములో నేర్పరిగా పోషించబడుట

ఆరాధన పిల్లలచేత నడిపించబడును

పిల్లలు సంతోషంతో వారికిష్టమైన బొమ్మలు / పండ్లు / ఇతర బహుమతులతో ఆలయంలోకి ప్రవేశించి ప్రభు బల్లపై ఉంచుతారు. వీటిని కృతజ్ఞతా ప్రార్థన ఆరాధన తర్వాత ఒకరితోనొకరు పంచుకుంటారు.

ఆరాధనకు పిలుపు:-

గురుపు: మా విశ్వాసమునకు తండ్రివైన దేవా! ప్రపంచ సండే స్కూల్ దినమును జరుపుకొనుటకు పోషించు మీ ప్రసన్నతను మా మధ్యకు ఆహ్వానిస్తున్నాము. మీరు పిల్లలను, పెద్దలను మీ పోలికతో మిమ్మును ప్రతిబింబించుటకు సృష్టించియున్నారు.

ఓ తండ్రి, కుమార, క్రీస్తు విశ్వాసమునకు కర్తవై యున్నారు. మీ చిన్న బిడ్డలమైన మేము క్రీస్తు విలువలతో ఎదుగుటకు మీ కృప, కనికరములతో మమ్మును పోషించుము. మీరు మావలె చిన్న పిల్లవానిగా ఎంచుకొని ఈ లోకానికి వచ్చి యున్నారు. ఓ పరిశుద్ధాత్ముడవైన దేవా! విరిగి, నలిగిన హృదయాలకు స్వస్థత కలుగచేయుటకు మమ్మును సాధనములుగా వాక్యమందు ఎదుగుటకు ప్రేరణ కలుగచేయుమని తర తరములను నీ ప్రేమచేత బంధించుము.

క్రీస్తు నందు ప్రియమైన తల్లిదండ్రులారా,స్నేహితులారా క్రైస్తవ విశ్వాసములో పెంచి పోషింపబడుటకు దేవుని బహుమానమని జ్ఞాపకం చేసుకొని వారిని మరువక ఉండునట్లు త్రియేక దేవుని నామమున ఇచ్చట చేరియున్నాము.

పిల్లలు దేవుని స్వరూపమును కలిగియున్నారని దేవునియొక్క సామాన్యమైన ఏలుబడిని ప్రత్యక్షపరుచుటకు ఆశతో కనిపెట్టు వారికి దేవుడు సహాయకారియై ఉన్నాడు. ప్రతి పిల్లవాడు వాని జీవితంలో దేవుని మార్గములో నడుస్తూ ఆయన ఉద్దేశ్యములను నెరవేర్చుటకు ఎదుగుట తప్పనిసరియైన బాధ్యతను మనకు అప్పగించి యున్నాడు. మన సండే స్కూల్ పిల్లలను దేవుని వద్దకు నడిపించుటకు ఈ దేశములో బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దుటకు మనము పిల్లల జీవితంలో దేవుని రాజ్యపు విలువలను వారిలో అలవర్చుటకు దేవుని యొక్క సన్నిధి, నడిపింపు, సహాయము ను కోరుదము.

సంఘము: మా తండ్రివి, తల్లివైన దేవా ! మేము పిల్లలను మా కుటుంబంలో సంఘములో దేవుని బహుమానమని ఎంచి వారిని సంరక్షించుటలో, పర్యవేక్షించుటలో మమ్మును బలపర్చుము. ప్రపంచంలోని సవాళ్లను ఎదుర్కొనుటకు క్రైస్తవ విశ్వాసములో వారిని వృద్ధి చేయుటకు సహాయము చేయుము. ఆమెన్.

ప్రారంభ ప్రార్ధన:

గురువు: నిత్యమైన, విశ్వాము గల దేవా ! మా జీవితములో మేము పచ్చిక గల చోట్లలో చిన్న గొర్రెపిల్లల వలె మీ సన్నిధికి నడిపించబడిన అనుభవము కలిగియున్నాము. మా జీవితములలో రక్షణను, విమోచనను కలిగియుండుటకు నిత్యమైన నీ ప్రేమ ద్వారా నీ ప్రియ కుమారుడైన యేసుక్రీస్తును మాతో ఉండుటకు పంపినందుకు కృతజ్ఞతలు చెల్లించుచున్నాము.

ఈ భూవియందు మా పొరుగువారితోను, ఇతర విశ్వాసులతోను శాంతి సమాధానాలతో జీవించులాగున నీ ప్రేమపూరితమైన సాధనములుగా మీ ఆత్మలో వృద్ధి చేసి బలపరుచుము. ఓ దేవా! పుడమిపైన దాచివుంచిన సృష్టి యొక్క అందాన్ని బట్టి ఆనందించుటకు మీరు మాకు ఇచ్చిన వివిధములైన తలాంతులను, వరములను బట్టి వందనములు చెల్లించుచున్నాము. మా మాటలలోను, తలంపులలోను, క్రియలలోను మీ స్వరూపమును ప్రతిబింబింపజేయుటకు మాకు సహాయము చేయుము. ఈ ఆరాధన అంతటిలో మీ ప్రసన్నతను అనుభవించుటకును పిల్లల ద్వారా దేవుడు ఎలా మాట్లాడుతున్నాడో తెలుసుకొనునట్లు మమ్మును సిద్ధం చేయమని యేసు నామమున ప్రార్థించుచున్నాము. ఆమెన్.

(పిల్లలచేత ప్రత్యేకమైన పాట/భజన)

పాపపు ఒప్పుకోలు: (మత్తయి 18:1-14 ఆధారంగా)

గురువు: యేసు "మీరు మార్పునొంది బిడ్డలవంటి వారైతేనేగాని పరలోక రాజ్యములో ప్రవేశింపరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

సంఘము: నిత్యమైన ప్రేమ కలిగిన దేవా! మార్పునొందకుండుటను బట్టి, చిన్న బిడ్డల వంటివారము కాకుండా పరలోకరాజ్యమునకు దూరముగా చేయుచున్న మా పాపములను బట్టి మమ్ములను క్షమించుము.

గురువు: యేసు " కాగా ఈ బిడ్డల వలె తన్ను తాను తగ్గించుకునేవాడు ఎవడో వాడే పరలోక రాజ్యములో గొప్పవాడు".

సంఘము: కనికరము గల తండ్రి ధీనులమై ఉండుటలో కలుగు అభ్యంతరములను దేవుని దృష్టియందును, మనుషుల దృష్టియందున మరియు మమ్మును పరలోక రాజ్యమునకు దూరపర్చుడి అభ్యంతరములను బట్టి మమ్మును క్షమించుము.

గురువు: యేసు “ఇలాంటి ఒక బిడ్డను నా పేరట చేర్చుకొనువాడు నన్ను చేర్చుకొనును”

సంఘము: అంగీకరించు మా దేవా! మా బిడ్డలను హత్తుకొనుటకు మా సహవాసములకు స్వాగతించుటకు చాలిన మనస్సులేనందును బట్టి మమ్ములను క్షమించుము.

గురువు: యేసు“ నాయందు విశ్వాముంచు ఈ చిన్నవారిలో ఒకనిని అభ్యంతరపర్చువాడు ఎవడో వాడు మెడకు పెద్ద తిరుగటి రాయి కట్టబడినవాడై మిక్కిలి లోతైన సముద్రములో ముంచి పడవేయబడుట వానికి మేలు”.

సంఘము: బాహాటమైన శ్రద్ధ గల దేవా! మా పిల్లలకు ఆత్మీయమైన పోషణ మరియు భావావేశములను భద్రత కల్పించకుండా మాలో ఉన్న అడ్డుగోడలను బట్టి మమ్ములను క్షమించుము.

గురువు: యేసు ఈ చిన్నవారిలో ఒక్కనినైనను తృణీకరింపబడకుండ చూచుకొనిడి. వీరి దూతలు, పరలోకమందున్న నా తండ్రి ముఖమును ఎల్లప్పడు పరలోకమందు చూచు చుందురని మీతో చెప్పచున్నాను.

సంఘము: న్యాయాధిపతియైన దేవా! మా పిల్లలను కులము, రంగు, అందము మరియు వయస్సు బుద్ధి జ్ఞానములు అనే వాటిచేత తృణీకరించినందుకు / అలక్ష్యము చేసినందుకు క్షమించుము.

గురువు: యేసు“ ఈ చిన్నవారిలో ఒకడైనను నశించుట పరలోకమందున్న మీ తండ్రి చిత్తము కాదు”.

సంఘము: దైవ సంబంధమైన మనస్సుకు కర్తవైన దేవా! మా పిల్లల జీవితములో భద్రత కల్పించుటలోను స్నేహపూరితమైన వాతావరణము కల్పించుటలో మా నిస్సహాయతను క్షమించుము.

**పాప క్షమాపణ:** చిన్న బిడ్డలను నా వద్దకు రానియుడి, వారిని ఆటంకపర్చవద్దు; దేవుని రాజ్యము ఇలాంటివారిదే. చిన్నబిడ్డ వలె దేవుని రాజ్యమును అంగీకరింపబడని వాడు అందులో ఎంతమాత్రము ప్రవేశింపడని మీతో నిశ్చయముగా చెప్పచున్నాను. మార్కు 10:14

దేవుని నిశ్చయమైన ప్రేమ,కనికరమును మన చుట్టు ఉన్నవారికి ప్రత్యేకముగా చూపుటకు సాధనములుగా బలపర్చి శాంతి, క్షేమమును దయచేయునుగాక.

**స్తుతి ఆరాధన మరియు కృతజ్ఞత:** సర్వశక్తిమంతుడైన దేవా! నిన్ను స్తుతించుచున్నాము. మీ దైవ సంకల్పము ద్వారా మీ స్వరూమందు నిర్మించినావు. మేము నీ మహిమను, మంచితనమును ప్రతిభింభించుటకు వాస్తవముగా చిన్న బిడ్డలద్వారా ఘనత మహిమలు పొందుటకు నీవే యోగ్యుడవు. చిన్న బిడ్డల మనస్తత్వము కలిగియుండుడని పిల్లల యొక్క గౌరవ విలువలను పెద్దలలో కలిగించినావు. చిన్న బిడ్డల యొక్క హక్కుల గూర్చి  అభయమిస్తు అడ్డగించిన వారిని దండించినావు. మా సంఘములో సండే స్కూల్ పిల్లలముగా మీకు మా సంఘ కాపరి, సంఘ పెద్దలకు, సండే స్కూల్ టీచర్స్‌కు, తల్లిదండ్రులు హద్దులు లేని ప్రేమ శ్రద్ధ చూపినందుకు కృతజ్ఞులమై ఉన్నాము. మేము పొందిన ఆధిక్యతను జ్ఞాపకము చేసుకొనుచున్నాము. మరియు ఎవ్వరైతే ఇట్టి అవకాశమును పొందలేకయున్నారో వారి నిమిత్తము ప్రార్థించుచున్నాము. మా జీవితముల ద్వారా మీకే ఘనత మహిమ కలుగునుగాక.

(ప్రభు బల్లపై ఉన్న బహుమతులను ఒకరితో నొకరు పంచుకొనుట)

**సంగ్రహ ప్రార్థన:** మా గురువైన గొప్ప దేవా! మీ జ్ఞానములో నిర్మించి సంరక్షిస్తూ ప్రజలు మీ వాక్యమునకు విధేయులై నీయందు బలవంతులగుటకు చేయుము. దేవా నిరీక్షణ కవచమును ఇచ్చి సువార్త పరిచర్యలో బలముగా నిలుచుటకు మమ్మును మేము మీ ధీన మనస్సును కలిగి చిన్న పిల్లల వలె మార్చబడుటకు, మీ వాక్యము ద్వారా పోషించబడి ప్రపంచమందలి దుష్టత్వములను యేసుక్రీస్తు ద్వారా అధిగమించుటకు నీతోను, పరిశుద్ధాత్మతోను నిత్యము జీవించుచూ పరిపాలించుచుండెడి యేసుక్రీస్తు ద్వారా వేడుకొనుచున్నాము. ఆమెన్.

**బైబిల్ పాఠాలు:**

సామెతలు. 23:15-26.,  దా.కీర్తనలు. 127 , ఎఫెస్సీ 6:10-18, మత్తయి. 18:1-6

ప్రకటనలు:

( పిల్లల చేత/ ప్రత్యేక పాట / ప్రదర్శన)

విశ్వాస ప్రమాణము:

పరలోక భూలోకముల సృష్టికర్తయగు సర్వశక్తిగల తండ్రియైన దేవుని నేను నమ్ముచున్నాను. ఆయన అద్వితీయ కుమారుడును మన ప్రభువైన యేసుక్రీస్తును నమ్ముచున్నాను. ఈయన పరిశుద్ధాత్మ వలన కన్యయగు మరియు గర్భమునందు ధరింపబడి

ఆమెకు పుట్టెను. పొంతిపిలాతు కాలమందు బాధపడి సిలువ వేయబడి చనిపోయి పాతిపెట్టబడి అదృశ్యలోకములోనికి దిగెను. మూడవ దినమున చనిపోయిన వారిలోనుండి తిరిగిలేచి పరలోకమునకు ఎక్కి సర్వశక్తి గల తండ్రియైన దేవుని కుడిచేతివైపున కూర్చుండియున్నాడు. సజీవకులను, మృతులకును తీర్పు తీర్చుటకు అక్కడినుండి ఆయన వచ్చును. పరిశుద్ధాత్మను నమ్ముచున్నాను, పరిశుద్ధ సార్వత్రిక సంఘమును పరిశుద్ధుల సహవాసమును పాప క్షమాపనను శరీర పునరుత్థానమును, నిత్య జీవమును నమ్ముచున్నాను. ఆమెన్.

**కానుకల పాటః**

ఒప్పంద కార్యక్రమము (పిల్లలను విశ్వాసములో పెంచి పోషించుటకు ఒప్పందము) (మొక్కలు నాటుట / ఏదైనా ఒక కార్యక్రమము)

**దీపారాధన :** (పిల్లలు ప్రతివారు క్యాండిల్ చేతబట్టుకొని)

గురువుః యెహోవా ఈరె, దేవుడే ప్రతివారి అవసములను తీర్చు దేవా! (అవసరాలు చూసుకుంటాడు) బడుగువారిగా ఎంచబడుతున్న పిల్లల విషయమై ఇల్లు, బట్ట, భోజనము దయచేయమని అడుగుతున్నాము. పేదరికము వ్యక్తిగత పాపము కాదుగాని తోటివారి అవసరతల గూర్చి ఇంగిత జ్ఞానము లేకపోవడమే మరియు సమాజాన్ని న్యాయము కొరకు నిర్మించినప్పుడు అందరు సంపూర్ణ జీవితాన్ని అనుభవించగలరు.

సంఘముః ప్రభువా ! దయతో మా ప్రార్ధన ఆలకించుము.

గురువుః యెహోవా శాలోం, దేవా, శాంతిమూర్తి, సమస్త మానవాళికి భూమికి శాంతి దయచేయు వాడా, శ్రమలలో చిక్కుకున్న పిల్లల విషయమై చొరవ తీసుకొని శాంతి దయచేసిన యెడల వారికి గౌరవ యోగ్యతలు సమకూరుతాయి. పిల్లలను తప్పదోవ పట్టించి బాలకార్మికులుగా, శారీరకంగా వ్యభిచారులుగా చేయుటకు కౄరంగా పిల్లల పట్ల ప్రవర్తించి అణిచివేసేవారిని హెచ్చరించి అట్టి దుష్ట క్రియల నుండి మార్చబడుటకు బలపర్చుము. బాలల హక్కుల కొరకు పనిచేయువారని అధికారులను, పిల్లలకు న్యాయము చేయుటలో వారిని హెచ్చించుము.

సంఘముః ప్రభువా దయతో మా ప్రార్ధన ఆలకించుము.

గురువుః యెహోవా రఫా. స్వస్థపరుచువాడా యుద్ధములచేత వలసల ద్వారా గాయపడిన శరీరాలను కులము, తరగతి, జాతి, వయస్సు అనే వివక్షల చేత మానసికంగా సమాజంలో ఉన్న అసమానతలను, వివక్షలను వారి మృదువైన ఉల్లాసమును నలిపివేయకుండా కనుగొని

వారి చుట్టు ఉన్న కష్టతరమైన పరిస్థితులయందు ఉపశాంతి కలిగియుండునట్లును, పెద్దలైన వారు ఆరోగ్యకరమైన సమాజాన్ని మంచి పిల్లల సమాజాన్ని నిర్మించే ప్రాముఖ్యతను తెలుసుకొనునట్లు చేయుము.

సంఘము: ప్రభువా దయతో మా ప్రార్ధన ఆలకించుము.

గురువు: యెహోవా నిస్సీ. మీ రాజ్య జెండా క్రింద విజయమును ఇచ్చు దేవా! నీ సమాజములోనూ, నీ ఇంటిలోనూ అనేక రకములైన చెడు అనుభవాలను అనుభవిస్తున్న చిన్న పిల్లల మధ్య నీ విజయ ప్రత్యక్షత కొరకు కనిపెట్టుచున్నాను. వారికి విజయము దయచేస్తావని ప్రార్థించుచున్నాను. మరియు విజయవంతముగా దుష్టత్వముపై దేవుని కృపలో విజయం సాధిస్తామని నమ్మునట్లు నిత్యము మమ్మును బలపర్చుము.

సంఘము: ప్రభువా దయతో మా ప్రార్ధన ఆలకించుము.

గురువు: మనము కొంత సమయము మౌనంగా ఉండి సండే స్కూల్ టీచర్లు పిల్లల కొరకు మరియు సరిచేసుకొని శిక్షణ ఇచ్చి పిల్లలు దేవుని కృపలోను మనుషుల దయలోను ఎదుగునట్లు ప్రార్థించుదము. మరియు మనము మన ప్రార్ధన విజ్ఞాపనలను ప్రభువుకు సమర్పించెదము.

ప్రభువు ప్రార్ధన: పరలోకమందున్న .......

గురువు ప్రార్ధన: మమ్మును ప్రేమిస్తున్న జీవము గల దేవా ! పిల్లలు ఆదివారపు ఆరాధనను నడిపించుటకు బలపర్చినందుకు కృతజ్ఞతలు చెల్లించుచున్నాము. పిల్లల చేత గొప్ప అద్భుతమైన యాజకత్వపు పరిచర్య జరిగించిన అనుభవము కలిగించినందుకు వందనములు. మేము నీ వారము, నీవు మా దేవుడవు. నలిగిన ప్రపంచానికి దీపముగా వెలుగునిచ్చుటకు ఉప్పు వలె ఉండునట్లు మమ్మును బలపర్చుము. మీ సంరక్షణలో మమ్మును నిలిపి మీ దృష్టియందు, జ్ఞానమందు, ఎదుగునట్లు సహాయం చేయమని యేసు నామమున ప్రార్థించుచున్నాము తండ్రి. ఆమేన్

దీవెన:

మన ప్రభువైన యేసుక్రీస్తు కృపయు, దేవుని ప్రేమయు, పరిశుద్ధాత్ముని సహవాసమును మీ అందరికి ఎల్లప్పడు తోడై ఉండునుగాక.